ఓం

శ్రీః

శ్రీరామస్తోత్రమ్

శా.శ.1945,శోభకృత్సంవత్సరపౌషమాసశుక్ల ద్వాదశి నాడు,

22.01.2024 న (ఉత్తరదేశంలో మాఘమాసం)

అయోధ్యలో బాలరామమూర్తిప్రాణప్రతిష్ఠాసం దర్భమున వ్రాసినది.

రచయిత

బొడ్డుచెర్ల మార్కండేయ ప్రసాద్.

101, ప్రైమ్ ఎంక్లేవ్,

3 వ వీధి, అలకాపురి, కొత్తపేట,

భాగ్యనగరం.

తెలంగాణ- 500035

చరవాణి :: 9440260163

శా.శ. 1945 శోభకృత్ పౌషబహుళద్వాదశ్యాం,అయోధ్యాబాలరామప్రతిష్ఠాపనదినే.

ఓం
శ్రీః

శ్రీరామస్తోత్రమ్

01 స్రగ్ధరా

శ్రీమత్సీతానుషక్తా హరిమణిరుచిభిః ప్రేక్షణీయా జనానాం

స్వర్ణాలంకారరమ్యా కనకపటయుతా శ్రేష్ఠగంధానులిప్తా,

పుణ్యస్త్రీరాజిపాణిగ్రథితబహుసుమస్రగ్ధరా రాజమానా

మూర్తి స్తే భాసతాం మే మనసి రఘుపతే! ముక్తిదానప్రశస్తా.

టీక:

రఘుపతే ! = రఘురామా!

శ్రీమత్-సీతా-అనుషక్తా = మంగళయుక్త ఐన సీతతో కూడినది,

హరిమణి-రుచిభిః, జనానాం, ప్రేక్షణీయా = ఇంద్రనీలకాంతులతో,

జనులకు చూడదగినది,

స్వర్ణ-అలంకార-రమ్యా = బంగరు నగలతో అందముగా ఉన్నది,

కనక-పట-యుతా = పచ్చని వస్త్రములుగలది,

శ్రేష్ఠ-గంధ-అనులిప్తా = ఉత్తమమైన గంధములు పూయబడినది,

పుణ్య-స్త్రీ-రాజి-పాణి-గ్రథిత-బహు-సుమ-స్రక్-ధరా = పుణ్యస్త్రీలు

కూర్చిన ఎన్నో పూల మాలలను ధరించినది,

రాజమానా = మెరిసిపోతూ ఉన్నది,

ముక్తి-దాన-ప్రశస్తా = ముక్తిని ఈయటంలో పేరు గాంచినది, ఐన,

తే, మూర్తిః = నీ రూపము,

మమ,మనసి,భాసతామ్ = నా మనసులో వెలుగుచుండు గాక.

02 శార్దూలవిక్రీడితమ్

ఆజన్మాచరితాఘభారవివశః సత్కార్యదూరో ఽస్మ్యహం,

భ్రష్ట శ్చంచలధీ, రనన్యశరణ స్త్వా మద్య రామ ! శ్రితః,

మత్పాపాల్పమృగావళీషు వినతక్లేశప్రణాశోద్యతా

కుర్యాత్ త్వత్పదయావలోకఫణితిః శార్దూలవిక్రీడితమ్

టీక:

అహమ్ = నేను,

ఆ-జన్మ-ఆచరిత-అఘ-భార-వివశః = పుట్టినప్పటినుండి చేసిన పాపాల భారంవలన వివశుడను,

సత్-కార్య-దూరః, భ్రష్టః = మంచి పనులకు దూరమై చెడిపోయిన వాడను,

చంచల-ధీః,అస్మి = చపలచిత్తుడను.

న-అన్య-శరణః, అద్య, త్వామ్, శ్రితః = వేరే దిక్కు లేనివాడనై, నేడు, నిన్ను చేరాను.

వినత-క్లేశ-ప్రణాశ-ఉద్యతా = ఆశ్రయించిన వాళ్ళ కష్టాలను పోగొట్టటానికి సిద్ధంగా ఉన్న

త్వత్-స-దయా-అవలోక-ఫణితిః = నీ దయగల చూపుల రీతి,

మత్-పాప-అల్ప-మృగ-ఆవళీషు = నా పాపాలు అనే క్షుద్రమృగాల పట్ల

శార్దూల-విక్రీడితమ్, కుర్యాత్ = పెద్ద పులియొక్క లీలను చేయాలి.

03 వసంతతిలకా

శ్రీరామ! భూమితనయోపవనప్రదేశ-

శోభావసంత! తిలకాయిత సర్వరాజ్ఞామ్!

త్వామంతరేణ సదయం సులభం శ్రితానాం

కో ౭ స్మాదృశాం లఘుధియాం భవతి ప్రసన్నః ?

టీక:

శ్రీరామ! = శ్రీరామా!

భూమితనయా-ఉపవన-ప్రదేశ-శోభా-వసంత! = సీత అనే తోట చోటికి వసంత ఋతువువంటివాడా!

సర్వ-రాజ్ఞాం, తిలకాయిత! = రాజుల అందరలోనికి తిలకంవంటివాడా!

శ్రితానామ్, సులభమ్, స-దయమ్,త్వామ్,అంతరేణ = చేరుకొన్న వాళ్ళకు సులభుడవు, దయగల వాడవు, ఐన నీవు తప్ప,

అస్మాదృశామ్, లఘు-ధియామ్, కః,ప్రసన్నః,భవతిః ?= మాబోటి అల్పబుద్ధులకు ఎవడు ప్రసన్నుడౌతాడు?

04 మందాక్రాంతా

విద్యా ఽల్పా మే , న బుధసఖితా, సక్తి రీష చ్చ ధర్మే,
మందా ఽఽక్రాంతా మమ మతి రియం కామితేష్వీహయైవ
శ్రీరామ త్వాం మమ హి హృదయం హృద్య సంపద్యతే ఽద్య
ప్రీత్యా ఽఽదృత్య క్షపయ బహుజన్మార్జితాఘౌఘ మాశు .

టీక:

మే = నాకు,

విద్యా, అల్పా = చదువు తక్కువ.

బుధ-సఖితా, న = పండితులతో మైత్రి లేదు.

ధర్మే, సక్తిః, చ, ఈషత్ = ధర్మంపట్ల ఆసక్తి కూడ రవంత మాత్రమే.

మందా, మమ, ఇయం, మతిః ,కామితేషు,ఈహయా,ఏవ,ఆక్రాంతా = తెలివి తక్కువదైన నా ఈ మనస్సు, కోరికలపట్ల స్పృహచేత ఆక్రమించబడ్డది,

హృద్య! శ్రీరామ ! =మనోహరుడవైన శ్రీరామా!

అద్య, మమ, హృదయం, త్వామ్, సంపద్యతే, హి = ఇప్పుడు నా మనసు నిన్ను చేరుకొంటున్నది సుమా!

ప్రీత్యా,ఆదృత్య, బహు-జన్మ-ఆర్జిత-అఘ-ఓఘం, ఆశు,క్షపయ= ప్రీతితో ఆదరించి, పెక్కు పుట్టువులలో చేసుకొన్న నా పాపాల రాశిని వెంటనే నశింపజేయి.

05 శిఖరిణీ

సురా నానారూపా వివిధఫలదాః సంతు నితరాం,
ఋుతే త్వాం సర్వేశం క ఇవ సకలార్థాన్ వితరతి?
అనన్యాపేక్షాకో రఘువర కటాక్ష స్తవ నృణాం,
యథా పుంసో గేహే సకలసుఖదాత్రీ శిఖరిణీ,

టీక:

రఘువర! = రామా!

వివిధ-ఫల-దాః, నానా-రూపాః, సురాః, సంతు, నితరామ్ = రకరకాల ఫలితాలను ఇచ్చే రకరకాల రూపాల దేవతలు ఉంటే ఉంటారు గాక.

సర్వేశం, త్వామ్, ఋతే, సకల-అర్థాన్, కః,ఇవ, వితరతి? = సర్వేశ్వరుడవైన నీవు తప్ప, కావలసినవాటిని అన్నిటినీ ఇచ్చేవాడు ఎవడని ?

గేహే, పుంసః, సకల-సుఖ-దాత్రీ, శిఖరిణీ,యథా = ఇంటిలో పురుషునికి అన్ని సుఖాలను ఇచ్చే ఉత్తమజాతిస్త్రీలాగ,

తవ, కటాక్షః, నృణామ్, న-అన్య-అపేక్షాకః = నీ కడకంటి చూపు, జనులకు, మరొకదానితో పని లేనిది (తానే చాలు, అన్నిటినీ ఇవ్వటానికి.)

06 మాలినీ

యమశమవశలజ్జాకౌతుకాధీనచిత్తా
క్షణమివ కథమ ప్యుత్త్రైక్షత క్ష్మాతనూజా
పరిణయసమయోత్కా మాలినీ మాలినం తం
స్మరతి రుచిరరూపం రాఘవ త్వాం మనో మే .

టీక:

పరిణయ-సమయ-ఉత్కా, మాలినీ, క్ష్మాతనూజా = పెండ్లి సమయంలో, ఉత్సుకురాలై, పూలదండను పట్టుకొని ఉన్న సీత,

అ-శమ-వశ-లజ్జా-కౌతుక-అధీన-చిత్తా =అణచరాని సిగ్గుకు , అణచరాని కుతూహలానికి లోబడిన మనసుగలదై,

మాలినమ్, యమ్ =పూల మాలను పట్టుకొని ఉన్న ఎవడినైతే ,

కథం,అపి, క్షణమ్, ఇవ, ఉత్ప్రేక్షత = ఎలాగో ఒక లాగ, క్షణం పాటు చూచినట్లు, తల ఎత్తి చూచిందో,

తం, రుచిర-రూపం, త్వాం, మే, మనః, స్మరతి = ఆ అందమైన రూపంగల నిన్ను, నా మనసు తలచుకొంటున్నది.

07 శాలినీ

మౌర్వ్యం చాపే సంతతం తే నదంతీం,

దృప్యద్వైరిప్రాణహృద్బాణమోక్త్రీమ్ ,

రామాభీక్ష్ణం కర్ణకోణం స్పృశద్భి-

ర్వ్యాతాయాత్తైః శాలినీం భావయే ఽహమ్

టీక:

రామ! = రామా!

సంతతమ్, నదంతీమ్ = తెంపు లేక మ్రోగుతూ ఉన్నది,

దృప్యత్-వైరి-ప్రాణ-హృత్-బాణ-మోక్త్రీమ్ = గర్విస్తున్న శత్రువుల ప్రాణాలను హరించే బాణాలను వదలుతూ ఉన్నది,

అభీక్ష్ణమ్, కర్ణ-కోణమ్, స్పృశద్భిః , యాతాయాతైః, శాలినీమ్ = ఎల్లప్పుడూ, చెవి కొనను తాకే రాకపోకలతో ప్రకాశిస్తూ ఉన్నది, ఐన

తే, చాపే, మౌర్వీమ్, అహమ్, భావయే = నీ వింటి నారిని, నేను స్మరిస్తూ ఉన్నాను.

08 ప్రహర్షిణీ

భావత్కే వచన ఉదీర్యమాణ ఏవ,

త్యక్త్వా ఽఽత్మప్రకృతి మనార్యమార్గజుష్టామ్,

అవ్యక్తం సుఖ ముపయా త్యపూర్వలబ్ధం

బుద్ధి ర్మే మిహిరకుల ప్రహర్షిణీయమ్.

టీక:

మిహిర-కుల! = సూర్యకులరామా!

భావత్కే, వచనే, ఉదీర్యమాణే, ఏవ = నీకు సంబంధించిన మాటను

పలుకుతూ ఉండగానే,

న-ఆర్య-జుష్టామ్, ఆత్మ-ప్రకృతిమ్, త్యక్త్వా = దుష్టులు అనుసరించేదైన,

తన సొంత స్వభావాన్ని వదలి,

మే, ఇయమ్, బుద్ధిః,ప్రహర్షిణీ = నా ఈ బుద్ధి, ఎంతో సంతోషంగలదై,

అ-పూర్వ-లబ్ధమ్, అవ్యక్తమ్, సుఖమ్, ఉపయాతి = ఇంతకు ముందు

దొరకనిది, చెప్పటానికి వలనుగానిది, ఐన సుఖాన్ని పొందుతున్నది.

09 ప్రియంవదా

హరిమణిప్రభతనుం మనోహరం

యముపయాత్యవనిజా ప్రియంవదా

హృదిభవంత మసకృత్ స్మరామి తం,

రఘుపతే మయి దయాం కురు ప్రభో!

టీక:

రఘుపతే ! = రామా!

హరిమణి-ప్రభ-తనుం, మనస్-హరం, యమ్ = ఇంద్రనీలమణివంటి

కాంతులు ఉన్న శరీరం గలిగి, మనోహరుడవైన ఎవడినైతే,

ప్రియంవదా, జనకజా, ఉపయాతి = ప్రియంగా మాటలాడే జానకి,

చెంత చేరుతున్నదో,

తమ్, భవంతమ్, అసకృత్, స్మరామి = ఆ నిన్ను, పలుమారులు తలచుకొంటున్నాను.

ప్రభో!, అయి, దయాం, కురు = స్వామీ ! నా పట్ల దయ జూపు.

10 రుచిరం

పితు 'ర్నృపో భవసి సుతే' తి వా వచో,

'వ్రజాధునా వన ' మితి కైకయీవచః

సమం శ్రుతం మనసి ధృతం చ యేన తం

స్మరామ్యహం రుచిరగుణం రఘుప్రభుమ్.

టీక:

'సుత! నృపః, భవసి.' ఇతి, పితుః, వచః, వా ='పుత్రా! నీవు రాజుగా ఔతున్నావు.' అని అన్న తండ్రి మాటనుగాని,

'అధునా, వనం, వ్రజ.' ఇతి కైకయీ-వచః,వా = 'ఇప్పుడు నీవు అడవికి పో.' అని అన్న కైకయి మాటను గాని,

యేన, సమం, శ్రుతం, సమం, మనసి, ధృతం, చ = ఎవడైతే ఒకే రకంగా విని ఒకే రకంగా మనసుకు పట్టించుకొన్నాడో,

తం, రుచిర-గుణం, రఘు-ప్రభుమ్, అహమ్, స్మరామి = ఆ గుణశాలి ఐన రఘురాముడిని నేను తలచుకొంటున్నాను.

11 ఉత్పలమాలికా

పంచదినైః శిలాతతిభి రేవ నలేన పయోనిధౌ కపి-
వ్రాతసహాయకేన సురసంస్తుతసేతు మకారయః కిల!
తాదృశశక్తిమంత మిషుసంగ్రహమాత్రపదాశ్రితాంబుధిమ్
రామ భవంత మీదృశపదోత్పలమాలికయైవ పూజయే .

టీక:

రామ ! = రామా!

కపి-వ్రాత-సహాయకేన, నలేన = వానరులే సహాయులుగా ఉన్న నలుడిచేత,

పయోనిధౌ, శిలా-తతిభిః, ఏవ, పంచ-దినైః = సముద్రంమీద, రాళ్ళ పోగులతోనే, ఐదు దినాలలో,

సుర-సంస్తుత-సేతుమ్, అకారయః, కిల = దేవతలు మెచ్చుకొన్న వంతెనను కట్టించావట!

ఇషు-సంగ్రహ-మాత్ర-పద-ఆశ్రిత-అంబుధిమ్, భవంతమ్ = బాణాన్ని

చేత పట్టుకొనటంతోనే సముద్రుడిని కాళ్ళ దగ్గరకు రప్పించుకొన్న నిన్ను,

తాదృశ-శక్తిమంతమ్ = అలాంటి శక్తిశాలిని ,

ఈదృశ-పద-ఉత్పలమాలికయా, ఏవ, అహం, పూజయే = ఇలాంటి మాటలు అనే కలువపూలదండతో మాత్రమే నేను పూజిస్తూ ఉన్నాను.

12 చంపకమాలికా

సరసి జలే ఽవగాహ్య సముపేత్య కుటీం ధృతధౌతశాటికాం

జనకసుతాం సుమై ర్బహుభి రుజ్జ్వలచంపకమాలికాం ముదా

నిహితవతీం గళే శిరసి చాత్మకరగ్రథితాం వినూతనాం

చిర మభివీక్షమాణ మభిరామ మహం రఘురామ మాశ్రయే

టీక:

సరసి, జలే, అవగాహ్య , కుటీమ్, సముపేత్య = కొలనులో నీటిలో స్నానం చేసి, కుటీరానికి చేరుకొని,

ధృత-ధౌత-శాటికామ్ , జనకసుతామ్ = ఉదికిన చీరను ధరించిన సీతను,

బహుభిః, సుమైః = ఎన్నో పూలతోపాటు

ఆత్మ-కర-గ్రథితామ్, వినూతనామ్, ఉజ్జ్వల-చంపక-మాలికామ్ = తన చేతితో అప్పుడే అల్లిన నవనవలాడుతూ ఉన్న సంపెగపూల దండను

శిరసి, గళే, చ, ముదా, నిహితవతీమ్ = తలమీద, మెడలోను పెట్టుకొన్న దానిని,

చిరమ్, అభివీక్షమాణమ్, అభిరామమ్ , రఘురామమ్ , ఆశ్రయే = ఎంతో సేపు పరిశీలనగా చూస్తూ ఉన్న అందగాడైన రఘురాముడిని ఆశ్రయిస్తాను.

13 ద్రుతవిలంబితం

మనసి రాజతు రామ! నిరంతరం,

దశశిరోహననస్య తవాకృతిః,

ధ్రుతవిలంబితమధ్యలయై ర్యశో

దివి చ యస్య పురా సమగీయత .

టీక:

రామ! = రామా!

యస్య, యశః, పురా, దివి, చ= ఎవని కీర్తి ఐతే మునుపు , స్వర్గంలో కూడ,

ద్రుత-విలంబిత-మధ్య-లయైః, సమగీయత = ద్రుతం, విలంబితం, మధ్యము అనే మూడు లయలతో పాడబడినదో/స్తుతింపబడినదో, దశశిరః-హననస్య, తవ, ఆకృతిః = రావణుడిని చంపిన ఆ నీయొక్క రూపం,

మనసి, నిరంతరం, రాజతు=మనసులో ఎల్లప్పుడు వెలుగు గాక!

14 స్వాగతా

చింతయామి చిరకాలముషిత్వా

కాననే సముపయాత మయోధ్యామ్,

స్వాగతాలపనబంధురబంధు-

ప్రేమహృష్టహృదయం రఘురామమ్,

టీక:

చిరకాలమ్, కాననే, ఉషిత్వా ,అయోధ్యామ్,ఉపయాతమ్ = చాలకాలము అడవులలో ఉండి అయోధ్యను చేరుకొన్న వానిని ,

స్వాగత-ఆలపన-బంధుర-బంధు-ప్రేమ-హృష్ట-హృదయమ్ = స్వాగతవాక్యాలతో బాగుగా ఉన్న బంధుచుల ప్రేమకు ఆనందించిన మనసుగల వానిని,

రఘురామమ్ , చింతయామి = రఘురాముడిని, స్మరించుకొంటాను.

15 ఆర్యా

సీతారక్షోద్యోగే

రక్షఃపతినిహతజరఠవిహగస్య

పితు రివ కృత్వా కృత్యా-

న్యాచరితార్యార్హరీతి రసి రామ ! (న్యార్యప్రణుతో ౽సి దాశరథే!)

టీక:

రామ! (దాశరథే!)= రామ!

సీతా-రక్షా-ఉద్యోగే = సీతను కాపాడే ప్రయత్నంలో,

రక్షఃపతి-నిహత-జరఠ-విహగస్య = రాక్షసరాజు చేతిలో (రావణుడిచేత) చంపబడిన ముదుసలి పక్షికి (జటాయువుకు),

కృత్యాని,పితుః,ఇవ,కృత్వా= చేయవలసిన పనులను, తండ్రికి చేసినట్లు చేసి,

ఆచరిత-ఆర్య-అర్హ-రీతిః,అసి = ఆర్యులకు తగ్గ పద్ధతిని ఆచరించిన వాడవు ఐనావు. (ఆర్య-ప్రణుతః,అసి = పెద్దలచేత నుతింపబడ్డావు.)

16 ఉపేంద్రవజ్రా

అచింతితాముష్మికమార్గ ఏవ

స్థితో౽ద్యపర్యంత మహం తు, రామ!

త్వదీక్షణం మద్బహుపాపశైలే

నృపేంద్ర! వజ్రాయిత మస్తు సద్యః.

టీక:

నృపేంద్ర! రామ! = రాజశ్రేష్ఠా! రామా!

అహం,తు, అద్య-పర్యంతం = నేను మాత్రం, ఇప్పటివరకు

అ-చింతిత-ఆముష్మిక-

మార్గః,ఏవ,అస్మి = మరణానంతరలోకమార్గాన్ని గురించి ఆలోచించిన వాడనే కాను.

అద్య, త్వత్-ఈక్షణమ్, సద్యః = ఇప్పుడు, నీ చూపు, వెంటనే,

మత్-బహు-పాప-శైలే = నాయొక్క పెక్కు పాపాలు అనే కొండపాలిట,

వజ్రాయితమ్,అస్తు = కొండలాగ ఐ ఉండును గాక!

17 పృథ్వీ

శరాసననిరంతరచ్యుతశరై ర్మహీజాపతి-

ర్దశాననశిరస్తతిం యుధిము హు ర్ముహుః ఖండయన్,

ధరాపతితతచ్ఛిరోవితతభూరిపృథ్వీభరో

దశాస్యహననా త్తతః క్షపితభూభరో రక్షతు

టీక:

యుధి, శరాసన-నిరంతర-చ్యుత-శరైః = యుద్ధంలో, తెంపు లేకుండ విడువబడిన బాణాలతో,

దశానన-శిరః-తతిం,ముహుః,ఖండయన్ = దశకంఠుడి తలలను మరల మరల నరకుతూ,

ధరా-పతిత-తత్-శిరః-వితత-భూరి-పృథ్వీ-భరః = నేల మీద పడిన ఆ తలలతో భూమియొక్క భారాన్ని పెంచినవాడు,

తతః, దశాస్య-హననాత్, క్షపిత-భూ-భరః = పిమ్మట, దశాస్యుడిని చంపటంతో, భూమియొక్క భారాన్ని పోగొట్టినవాడు, ఐన మహీజాపతిః, రక్షతు = సీతాపతి రాముడు, నన్ను కాపాడాలి.

18 హరిణీ

జనవచనతః సీతాశీలం ప్రతి, వ్యథయా ఉఽకులో,
చకితహరిణీనేత్రాం పత్నీం వనేషు విసృష్టవాన్,
గృహపతిపదాత్ స్వీయాత్, రాజ్ఞః పదం తు విశేషయన్
జనపతికులాదర్శో రామః సదా మమ రక్షకః.

టీక:

సీతా-శీలం, ప్రతి, జనవచనతః, వ్యథయా, ఆకులః = సీతయొక్క శీలాన్ని గురించి పజలయొక్క మాటలవలన బాధపడి,
స్వీయాత్,గృహపతి-పదాత్, రాజ్ఞః,పదం,తు, విశేషయన్ = తన గృహస్థుడి స్థానంకంటె రాజు స్థానాన్ని మించిన దానినిగా చేస్తూ,
చకిత-హరిణీ-నేత్రాం, పత్నీమ్, వనేషు, విసృష్టవాన్ = బెదరిన లేడి కనుల వంటి కనులుగల తన భార్యను అడవులలో వదలిపెట్టిన వాడు,
జనపతి-కుల-ఆదర్శః, రామః,మమ, సదా, మమ, రక్షకః = రాజులందరకూ
ఒజ్జబంతి ఐనవాడు, రాముడు , నాకు ఎల్లప్పుడు రక్షకుడు.

19 వంశస్థం

విభీషణో రామ! పదం తవ శ్రితో

గృహీత ఏవార్యనుజః స చ త్వయా,

ప్రవర్తనం త త్తవ బాలశిక్షకైః

నృపాలవంశస్థవిరై రుదాహృతమ్

టీక:

రామ! = రామా!

విభీషణః, తవ, పదం, శ్రితః = విభీషణుడు నీ పాదాన్ని ఆశ్రయించాడు.

అరి-అనుజః, సః, చ, త్వయా, గృహీతః, ఏవ = శత్రువుకు తమ్ముడైన అతడిని నీవు గ్రహించనే గ్రహించావు.

తవ,తత్,ప్రవర్తనమ్ = ఆ నీ ప్రవర్తనం,

బాల-శిక్షకైః, నృపాల-వంశ-స్థవిరైః, ఉదాహృతమ్ = బాలురకు ప్రవర్తనం నేర్పే రాజకులవృద్ధులచేత ఉదాహరింపబడుతున్నది.

20 ఇంద్రవంశం

పాదేన కాయం క్షిపతే చ దుందుభేః,

సాలాన్ చ సప్తైకశరేణ భంజతే

సుగ్రీవశంకాపరిహారిణే విభో!

భూమీంద్రవంశాభరణాయ తే నమః.

టీక:

విభో! = స్వామీ!

దుందుభేః, కాయమ్, పాదేన,క్షిపతే = దుందుభియొక్క శరీరాన్ని

కాలితో తన్నుతున్న (వానికి),

సాలాన్, సప్త,చ, ఏక-శరేణ,భంజతే = ఏడు మద్ది చెట్లను కూడ ఒకే

బాణంతో నరకుతున్న (వానికి),

సుగ్రీవ-శంకా-పరిహారిణే = (వాలివధ విషయంలో) సుగ్రీవుడి

సందేహాన్ని పోగొట్టుతున్న (వానికి)

భూమీంద్ర-వంశ-ఆభరణయ,తే,నమః = రాజకులానికే ఆభరణమైన

వానికి,నీకు, నమస్కారం.

21 రథోద్ధతా

రావణస్య హయదంతిభీషణా వీరయోధవిలసద్రథోద్ధతా

చంచలాత్మకపిపత్తిసంపదా వాహినీ రఘువర ! త్వయా హతా,

టీక:

రఘువర! = రఘూత్తమా!

హయ-దంతి-భీషణా= గుర్రాలతోను ఏనుగులతోను భయంకరంగా ఉన్నది,

వీర-యోధ-విలసత్-రథ-ఉద్ధతా = వీరులైన యోధులతో విలసిల్లే రథాలతో ఉద్ధతంగా ఉన్నది, ఐన,

రావణస్య, వాహినీ =రావణుడి సైన్యము,

చంచల-ఆత్మ-కపి-పత్తి-సంపదా, త్వయా, హతా = చపలచిత్తులైన కోతులే పదాతిసంపదగా ఉన్న నీచేత చంపబడినది!

22 భుజంగప్రయాతమ్

సదా వక్రబుద్ధేః భుజంగప్రయాతం

సమం యస్య వృత్తస్య తం వైరిణం చ,

పరిత్యజ్య లబ్ధం రణే రాక్షసేంద్రం !

త్వయా ఽఽపూర్వచర్యా కృతా రామచంద్ర

టీక:

రామచంద్ర! = రామచంద్రా!

సదా, వక్ర-బుద్ధేః, యస్య,వృత్తస్య, భుజంగ-ప్రయాతం, సమమ్= ఎల్లప్పుడు వక్రబద్ధి ఐన ఎవడియొక్క నడవడికకు, పాముయొక్క నడక సమానమో,

వైరిణం, తమ్, రాక్షసేంద్రం, చ = శత్రువైన ఆ రాక్షసరాజును సైతము,

రణే, లబ్ధం, పరిత్యజ్య = యుద్ధంలో చేజిక్కినవాడిని, చంపక వదలిపెట్టి,

త్వయా, అపూర్వ-చర్యా, కృతా = నీచేత ఒక అపూర్వమైన పని చేయబడినది. (కుటిలుడైన శత్రువును, చంపే అవకాశం దొరకినా కూడ చంపక వదలిపెట్టటం అపూర్వం అని.)

23 స్రగ్విణీ

సీతయా సాక ముద్యానమధ్యే సర-
స్తీరసంచారిణో భూషణస్ఫీతయా
వ్యాప్తిమద్గాఢగంధాఢ్యనానాసుమ-
స్రగ్విణీ మూర్తి రుద్భాతి తే రాఘువ!

టీక:

రాఘువ ! = రాఘువా!

ఉద్యాన-మధ్యే = నగరి తోటలో,

భూషణ-స్ఫీతయా, సీతయా, సాకం = అలంకారాలతో నిం/దుగా ఉన్న సీతతో

సరః-తీర-సంచారిణః,తే = కొలని ఒడ్డున తిరుగుతూ ఉన్న నీయొక్క,

వ్యాప్తిమత్-గాఢ-గంధ-ఆఢ్య-నానా-సుమ-స్రగ్విణీ, మూర్తిః =అంతటా

వ్యాపిస్తూ ఉన్న దిట్టమైన వాసనలు మీరే రకరకాల పూల దండలను ధరించిన రూపం,

ఉద్భాతి = వెలిగిపోతూ ఉన్నది.

24 పంచచామరమ్

గుణే శ్రుతే బలే మతౌ వపుష్యథ క్వచిత్ క్వచిత్
విశిష్యతే జన; స్తథా ప్యహం తు నిశ్చితాత్మనా
వపు ర్గుణః శ్రుతం మతి ర్బలం చ పంచ చామర-
స్తుతాని యస్య తం నృపం సదా స్మరామి రాఘవమ్.

టీక:

గుణే, శ్రుతే, బలే, మతౌ, అథ, వపుషి = గుణములో, విద్యలో, శక్తిలో, తెలివిలో, ఇక శరీరంలోను (=అందంలోను),

క్వచిత్,క్వచిత్, జనః,విశిష్యతే = అక్కడక్కడ/ఒక్కొక్కదానిలో మనిషి అధికుడై ఉంటాడు.

తథా,అపి, అహం, తు, నిశ్చిత-ఆత్మనా = కాని, నేను మాత్రం, దృఢమైన మనస్సుతో,

యస్య, వపు, ర్గుణః, శ్రుతం, మతి, ర్బలం, పంచ, చ = ఎవనియొక్క అందము, గుణము, విద్య, తెలివి, శక్తి - ఐదు కూడ,

అమర-స్తుతాని = దేవతలచేత మెచ్చబడినవో,

తమ్, నృపమ్, రాఘవమ్, సదా, స్మరామి = రాజైన ఆ రాఘువుడిని ఎల్లప్పుడు తలచుకొంటాను.

25 అశ్వధాటీ

గుర్వాజ్ఞయాత్రుటితశర్వాశుగాసన ! సుపర్వాళిసంస్తుత ! విభో!

దుర్వాక్యభాషిబహుగర్వాతిరిక్తఖరనిర్వాపణక్షమశర !

స్వర్వాసివైరిపతిగర్వాపహారచణ ! సర్వాధికాయుధభృతాం !

దుర్వారబాణహతగీర్వాణనాథసుత ! గీర్వార మాకలయ మే .

టీక:

విభో! = స్వామీ!

గురు-ఆజ్ఞయా, త్రుటిత-శర్వ-ఆశుగాసన = గురువైన విశ్వామిత్రుడి ఆనతి మేరకు శివధనుస్సును విరచిన వాడా!

సుపర్వ-ఆళి-సంస్తుత ! = దేవతలచేత పొగడబడిన వాడా1

దుర్వాక్య-భాషి-బహు-గర్వ-అతిరిక్త-ఖర-నిర్వాపణ-క్షమ-శర =
పలుగు మాటలు పలికే, ఎంతో పొగరుతో మిడిసిపడిన, ఖరుడిని
సంహరించజాలిన బాణములుగలవాడా!
స్వః-వాసి-వైరి-పతి-గర్వ-అపహారచణ = దేవతల శత్రువులైన
రాక్షసరాజు రావణుడి గర్వాన్ని పోగొట్టటంతో ప్రసిద్ధుడవైన వాడా!
ఆయుధభృతాం, సర్వ-అధిక ! = ఆయుధాలను పట్టినవారిలోని కెల్ల
అధికుడవైన వాడా!
దుర్వార-బాణ-హత-గీర్వాణ-నాథ-సుత = ఆపరాని బాణంతో
చంపబడిన ఇంద్రతనయుడు గలవాడా(=వాలిని చంపిన వాడా!)
మే, గీః-వారమ్,ఆకలయ = నా వాక్కులసమూహాన్ని
పరికించు/పట్టించుకో.

26 ఇంద్రవజ్రా

ఘోరేంద్రవజ్రాహతి రప్యపార్థా
వక్షస్యభూ ద్యస్య స రావణో ౭పి,
త్వద్బాణఘాతేన సువిహ్వలో ౭భూత్,
తద్వీక్ష్య దేవాః నన్నృతు శ్చ రామ!

టీక:

రామ! = రామా!

యస్య,వక్షసి = ఎవని వక్షఃస్థలంమీదనైతే

ఘోర-ఇంద్ర-వజ్ర-ఆహతిః , అపి, అప-అర్థా, అభూత్ = భయకరమైన

ఇంద్రుని వజ్రపు దెబ్బ కూడ , నిరర్థకం ఐనదో,

సః,రావణః,అపి = ఆ రావణుడు సైతం,

త్వత్-బాణ-ఘాతేన, సు-విహ్వలః , అభూత్ = నీ బాణపు తాకుతో,

ఎంతో కలగుండు పడిపోయినవాడైనాడు,

తత్, వీక్ష్య, దేవాః, ననృతుః, చ = దానిని చూచి, దేవతలు గంతులు

వేసారు కూడ.

27 అనుష్టుప్.

గ్రథితా భక్తిసూత్రేణ, సువృత్తసుమమాలికా,

ముద్రాలంకారబంధేయం తుభ్యం రామ మయార్పితమ్

టీక:

భక్తి-సూత్రేణ, గ్రథితా = భక్తి అనే దారంతో కట్టినదీ,

ముద్రా-అలంకార-బంధా = ముద్రాలంకారం అనే ముడి ఉన్నదీ,

(ముద్ర=ముడి/ మూత/కట్టు)

ఇయం, సు-వృత్త-సుమ-మాలికా=ఈ మంచి వృత్తాలనే పూవులయొక్క దండ,

తుభ్యం, మయా, అర్పితమ్ = నీకు నాచేత అర్పించబడినది.

30 మంగళమహాశ్రీ

ప్రాప్య రఘువీర! భవదీయనవమందిరవిభాసితభవత్పుర మయోధ్యామ్,

పంచశతవర్షధృతభారతమహీహృదయశల్య మధునోద్ధృత మకార్షీః

మ్లేచ్ఛజనతుచ్ఛతమదుశ్చరిత మాశు హర, దేవ తవ భాసురదయాయాః

అస్తు సతతం భరతవర్షభువి సర్వజనసౌఖ్యకరమంగళమహాశ్రీః

టీక:

రఘువీర! = రఘువీరా!

భవదీయ-నవ-మందిర-విభాసిత-భవత్-పురమ్, అయోధ్యామ్, ప్రాప్య= నీయొక్క క్రొత్త మందిరముతో ప్రకాశించిన నీ నగరమైన అయోధ్యను చేరి,

పంచ-శత-వర్ష-ధృత-భారత-మహీ-హృదయ-శల్యం = ఐదునూర్ల ఏళ్ళపాటు భరించబడిన భారతభూమియొక్క గుండెలోని ములుకును ,

అధునా, ఉద్ధృతమ్, అకార్షీః = నేడు, పెకలించబడ్డదానినిగా చేసావు.

మ్లేచ్ఛ-జన-తుచ్ఛతమ-దుశ్చచరితమ్, ఆశు, హర = మ్లేచ్ఛులయొక్క

నీచతమమైన చెట్ట చేష్టను వెంటనే పోగొట్టు.

దేవ! తవ, భాసుర-దయాయాః = దేవా! నీయొక్క విలసితమైన దయవలన,

భరతవర్ష-భువి,సతతమ్ = భారతభూమిలో ఎల్లప్పుడు,

సర్వ-జన-సౌఖ్య-కర-మంగళ-మహా-శ్రీః, అస్తు = అందరు జనులకు సౌఖ్యం కలిగించే క్షేమమనే గొప్ప సంపద ఉండు గాక!

31 కృతిసమాప్తిః

దేవభక్తి రివ భిన్నవిధానా

భిన్నవృత్తరచితా స్తుతి రేషా

రామభక్తజనమానసమోదం

పూజనేషు పఠితా ప్రదదాతు

టీక:

భిన్న-విధానా, దేవ-భక్తిః, ఇవ,భిన్న-వృత్త-రచితా, ఏషా, స్తుతిః = వేరు వేరు మార్గాలు ఉండే దైవభక్తిలాగ, భిన్నమైన వృత్తాలతో రచించబడ్డ ఈ స్తుతి,

పూజనేషు, పఠితా = పూజలలో చదువబడినదై,

రామ-భక్త-జన-మానస-మోదమ్ , ప్రదదాతు = రామభక్తులైన జనుల మనసులకు సంతోషాన్ని ఇచ్చును గాక!

శా.శ. 1945 శోభకృత్ పౌషబహుళద్వాదశ్యాం,అయోధ్యాబాలరామప్రతిష్ఠాపనదినే.

32

శోభకృతి పౌషశుక్ల - ద్వాదశ్యాం, శరపయోధిరత్నేందౌ (1945) ,
శాకే ఽబ్దే , రచన మిదం పూర్ణం, శ్రుతినేత్రఖద్విశి (2024) హూణే ఽబ్దే.

శాలివాహనశకం 1945 వ ఏట, శోభకృత్సంవత్సరంలో, పుష్యమాసంలో, శుక్లపక్షంలో, ద్వాదశినాడు, సామాన్యశకం 2024 వ సంవత్సరంలో, ఈ రచనం పూర్తి ఐంది.

33

ఆంధ్రః కుత్ససగోత్రో జోగాంబాసుబ్బరాయయోః పుత్రః
నందవరవిప్రవంశ్యో మార్కండేయప్రసాదనామా ఽహమ్.

నేను తెలుగు వాడను. కుత్సగోత్రం వాడను. జోగమ్మ, సుబ్బారావు అనే వారల కొడుకును. నందవరశఖ బ్రాహ్మణుడను. మార్కండేయ ప్రసాద్ అనే పేరు గలవాడను.

-*- ఇతి శ్రీః -*-